



మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

14.1.2026 బుధవారం Wednesday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 266 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar


సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

## ప్రారంభానికి సిద్ధంగా ప్రధాని కార్యాలయం

**సర్వాంగ సుందరంగా రూపు దిద్దుకున్న కొత్త ఆఫీస్**
**సేవాతీర్థ్‌లోకి త్వరలోనే మారనున్న మోడీ**



ఢిల్లీలో ప్రతిష్టాత్మక సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన ప్రధానమంత్రి కొత్త కార్యాలయం ప్రారంభానికి సిద్ధ మైంది. రైసినా హిల్ సమీపంలో అత్యాధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకున్న ఈ భవన సముదాయంలోకి ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెలలోనే మారే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. నిర్మాణ దశలో 'ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్' గా పిలిచిన ఈ సముదాయానికి కేంద్ర ప్రభుత్వం 'సేవా తీర్థ్' అని నామకరణం చేసింది.

4



# కుంభమేళాకు మించి మహాజాతర

## రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు

- సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ
- మేడారం జాతర ఏర్పాట్లపై మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క

**జనతా న్యూస్, హైదరాబాద్ :** ఈ నెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరిగే మే డారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి గతంకన్నా రెట్టింపు సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వ యంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మంత్రులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, సీతక్క అన్నారు. మేడారం జాతరపై స చివాలయంలో జరిగిన ఉ న్నత స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్ర ధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సబ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజ య్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు,

మిగతా 2 లో



2

## 18న మేడారంలో కేబినేట్ భేటీ?

- 19న మేడారం పనులకు సీఎం ప్రారంభోత్సవాలు
- 19న రాత్రికి దావోస్ వెళ్లనున్న రేవంత్

## కైట్ ఫెస్టివల్ షురూ!

- దాదాపు 19 దేశాల నుంచి కైట్ ఫ్లయర్స్ హాజరు

2



## వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే!

- ఒక్క కరిచినా అందుకు బాధ్యత వహించాల్సిందే
- అందుకు విధించే జరిమానాలకు సిద్ధంగా ఉండండి
- వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారు కూడా దోషులే
- సుప్రీం కోర్టు ఘాటు హెచ్చరిక



## కవితకు నో చాన్స్!

- కాంగ్రెస్‌లో చేర్చుకునే అవకాశం లేదు
- బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యతు లేదు.. రాదు
- కేసీఆర్ కుటుంబ అవినీతిపై కవిత వ్యాఖ్యలే నిదర్శనం
- మీడియాతో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

3



## పది నిముషాల ఛాలెంజ్‌కు చెక్

**గిగ్ వర్కర్లపై ఒత్తిడి తగ్గించే విధంగా కీలక నిర్ణయం**

4





## ఉగ్రవాదానికి తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతాం

**ఆపరేషన్ సిందూర్‌లో భూతల దాడులు**
**భద్రతా సవాళ్లను ఎదుర్కోవ డంలో సంసిద్ధత**
**షక్సాగామ్ వ్యాలీ ఎప్పటికీ భారత్‌లో భాగమే**
**మీడియా సమావేశంలో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర**

4





# మహిళా ఐఏఎస్‌ఇష్యూపై సజ్జనార్‌తో సిట్

**సీఎం ఫొటోల మార్ఫింగ్‌పై కూడా..**
**8 మంది సభ్యులతో ప్రత్యేక బృందం**

**జనతా న్యూస్, హైదరాబాద్ :** హైదరాబాద్ సీసీఎస్‌తో పాటు నారాయణపేట జిల్లా మద్దూర్‌లో నమోదైన సంచలన కేసుల్లో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రత్యేక దర్యాప్తు బృందంను ఏర్పాటు చేశారు. ఈ సిట్‌కు హైదరాబాద్ సీపీ సజ్జనార్ నాయకత్వం వహించనున్నారు. మొత్తం 8 మంది సభ్యులతో ఈ ప్రత్యేక బృందాన్ని డీజీపీ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోలను అసభ్యకరంగా పోస్ట్ చేసిన వ్యవహారంలో తెలంగాణా పబ్లిక్ టీవీ వాట్సాప్ గ్రూప్‌నకు చెందిన కావలి వెంకటేశ్‌పై కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 11న మద్దూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

మిగతా 2 పేజీలో




# భూ భారతి

## భూ హక్కులకు కొత్త దిశ

హైదరాబాద్ ,జనతా న్యూస్: రాష్ట్రంలో భూ పాలనకు స్పష్టత తీసుకురావాలనే లక్ష్యంతో రూపుదిద్దుకుంటున్న భూ భారతి వ్యవస్థపై చర్చ పెరుగుతోంది. భూమి ఉన్నప్పటికీ హక్కులు స్పష్టంగా లేక ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు, సామాన్యులకు ఈ విధానం ఊరటనిస్తుందని రాజకీయ, పరిపాలనా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. భూ భారతి ఆలోచన వెనుక ఉద్దేశం భూ హక్కుల పరిరక్షణేనని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృక్పథంగా కనిపిస్తోందని పార్టీ వర్గాలు చెబుతున్నా యి. భూమికి సంబంధించిన రికార్డులు స్పష్టంగా ఉ ండటం ద్వారా రైతు భవిష్యత్తు భద్రమవుతుందనే ఆలోచనతోనే ఈ విధానం రూపుదిద్దుకుందని విశ్లేషిస్తున్నారు. గతంలో భూ రికార్డుల్లోని పొరపాట్లు, సాంకేతిక సమస్యల కారణంగా అనేక మంది రైతులు కార్యాలయాలు, కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్న విమర్శలు ఉన్నాయి. అలాంటి పరిస్థితులకు పునరావృతం లేకుండా చేయడమే భూ భారతి లక్ష్యమని చెప్పబడుతోంది. మ్యుటేషన్, వారసత్వ మార్పులు, రికార్డు సవరణలు వంటి అంశాల్లో పారదర్శకత తీసుకురావడంపై దృష్టి పెట్టినట్లు సమాచారం. భూమి రైతుకు జీవనాధారం మాత్రమే కాకుండా ఆస్తి, భద్రత, గౌరవానికి ప్రతీకగా భావిస్తారు. ఆ హక్కులు స్పష్టంగా ఉండటం వల్ల గ్రామీణ స్థాయిలో వివాదాలు తగ్గి సామాజిక శాంతి నెలకొనే అవకాశం ఉంటుందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. రెవెన్యూ వ్యవస్థలో జవాబుదారీతనం పెరగడం కూడా ఈ విధానం ద్వారా సాధ్యమవుతుందని చెబుతున్నారు. భూ భారతి అమలుతో భూ పాలనలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని, ఇది కేవలం పరిపాలనా మార్పు కాకుండా రైతుల జీవితాలను ప్రభావితం చేసే కీలక సంస్కరణగా మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.




# చైనా మంజా విక్రయాలపై నివేదిక ఇవ్వండి

## హైదరాబాద్ సీపీని ఆదేశించిన మానవహక్కుల కమిషన్

**హైదరాబాద్, జనవరి 13:** చైనా మంజా విక్రయాలు, వినియోగంపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయింది. దీనిపై ఫిబ్రవరి 26లోగా పూర్తి నివేదిక సమర్పించాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్‌ను ఆదేశించింది. తెలంగాణాలో బ్యాన్ చేసిన చైనా మాంజా వాడకం వల్ల జరుగుతున్న గాయాలు, మరణాలపై హ్యూమన్ రైట్స్ అడ్వకేట్ ఇమ్మానేని రామారావు తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్‌లో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 30న దాఖలైన ఈ పిటిషన్‌లో.. చైనా మాంజా పూర్తిగా నిషేధించాలని, విక్రయాలు, ఉపయోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని రామారావు కోరారు. పిటిషన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా చైనా మాంజా వల్ల తీవ్రమైన గాయాలు, మరణాలు సంభవిస్తున్నాయి. కీసరలో జశ్వంత్ రెడ్డి అనే ఓ బాలుడు తీవ్ర గాయాలపాలయ్యాడు, షమ్షేర్‌గంజ్‌లో జమీల్ అనే వ్యక్తి మెడచుట్టూ లోతైన కోతపడి సుమారు 22 కుట్లు పడ్డాయి. ఈ మాంజా గాజు లేదా మెటల్ కోటింగ్‌తో తయారవుతుంది. దీనిని పతంగుల పోటీల్లో ఉపయోగిస్తుంటారు. ఇది చాలా ప్రమాదకరమైనది అని పిటిషనర్ విన్నవించారు. చైనా మాంజాపై పూర్తి నిషేధం అమలు చేయాలని.. ఈ-కామర్స్ వెబ్‌సైట్లలో దీని అమ్మకాలపైనా చర్యలు తీసుకోవాలని పిటిషనర్లు కోరుతున్నారు. కాగా.. ఇటీవల హైదరాబాద్ పోలీసులు చైనా మాంజా విక్రయాలపై దాడులు చేసి, రూ.1.24 కోట్ల విలువైన స్టాక్ సీజ్ చేశారు. 143 మందిని అరెస్ట్ చేశారు.

# 18న మేడారంలో కేబినేట్ భేటీ?

**హైదరాబాద్, జనవరి 13:** రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 18న ములుగు జిల్లా మేడారంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. రాజదాని వెలుపల కేబినేట్ భేటీ జరపాలని నిర్ణయించడం ఇటీవల ఇదే ప్రథమం. అయితే సీఎం షెడ్యూల్ కారణంగా అక్కడ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై అధికారికంగా సమాచారం తెలియాల్సి ఉంది. 'సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతర' ఈ నెల 28న ప్రారంభం కానుండడంతో.. సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మేడారంలో క్యాబినెట్ భేటీ నిర్వహించనున్నట్లు సమాచారం. 18న ఉదయం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు చేస్తారు. అక్కడే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సీపీఐ వంద సంవత్సరాల వేడుకకు హాజరవుతారు. అదే రోజు సాయంత్రానికి ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం మేడారం చేరుకుంటుంది. 5 గంటల తర్వాత క్యాబినెట్ సమావేశమయ్యే అవకాశాలున్నాయి. 19న ఉదయం అమ్మవార్ల నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం, దర్శనం అనంతరం ముఖ్యమంత్రి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు. అదే రోజు రాత్రి దావోస్‌కు వెళ్తారు. 18న మేడారంలో నిర్వహించాలని యోచిస్తున్న మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా త్వరలో పురపాలక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో పట్టణాభివృద్ధి పథకాలపై చర్చించే అవకాశముంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపైనా క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఫిబ్రవరి 1న కేంద్ర బ్జడెట్ ప్రవేశపెట్టనుండడంతో అందుకు అనుగుణంగా శాఖల వారీగా రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిసింది. రైతుభరోసా నిధుల విడుదల, హ్యామ్ రోడ్లు, తదితర అంశాలపైనా నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

# సమ్మక్క జాతరకు రానున్న సీఎం

## మేడారం జాతర రూట్‌లో మరమ్మత్తులు

**ములుగు, జనవరి 13:** సమ్మక్క- సారలమ్మలను దర్శించుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చే కొత్త దారికి అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు. సీఎం నేరుగా హెలీప్యాడ్ నుంచి కాన్వాయ్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ మీదుగా దేవస్థానం ముందు ప్రధాన ద్వారం వద్దకు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో సీఎం వచ్చే దారికి భక్తుల క్యూలైన్‌గా మార్చేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. దీంతో సీఎం రాకతో భక్తుల దర్శనాలు నిలిపివేసి వారు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా కొత్త దారిని ఏర్పాటు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. అలాగే మహాజాత రకు మేడారం వచ్చే భక్తుల సౌకర్యాల్లో భాగంగా స్నాన ఘట్టాలకు అధికారులు పెయింటింగ్ పనులు ప్రారంభించారు. మెట్లు శుభ్రంగా ఉండే విధంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. సమ్మక్క-సారలమ్మలను దర్శించుకోవ డానికి తరలివచ్చే భక్తులకు అధికారులు ఉచితంగా తాగు నీరు సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో ట్రాక్టర్ ద్వారా ట్యాంకులు ఏర్పాటు చేసి అందజేస్తున్నారు.

# గాదె ఇన్నయ్య ఆశ్రమం, ఇంట్లో ఎన్ఐఏ సోదాలు

**జనగామ, జనవరి 13:** సామాజిక ఉద్యమకారుడు గాదె ఇన్నయ్యకు చెందిన జాఫర్‌ఘడ్ ప్రాంతంలోని మాఇల్లు అనే పేరుతో ఉన్న అనాథశ్రమంలో మంగళవారం ఉదయం నుంచి నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఎన్ఐఏ సిబ్బందితో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనాథాశ్రమంలో మంగళవారం ఉదయం నుంచే ఎన్ఐఏ అధికారులు బృందాలుగా విడిపోయి.. ఆశ్రమంలోని రికార్డులు, కంప్యూటర్లు, ఇతర పత్రాలను నిశితంగా పరిశీలించారు. ఎన్ఐఏ సోదాలు చేస్తుండటంతో మీడియా ఆ ప్రాంతానికి చేరుకుంది. అయితే సోదాలు జరుగుతున్న సమయంలో సమాచారం బయటకు రాకుండా మీడియాను లోపలికి అనుమతించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఇన్నయ్యను ఎన్ఐఏ ఇప్పటికే అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆయనపై ఉపా చట్టం కింద కేసు నమోదు చేశారు. రిమాండ్‌లో ఉన్న ఇన్నయ్యను ఎన్ఐఏ విచారిస్తోంది. ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. విచారణలో భాగంగానే ఇన్నయ్యకు సంబంధించిన అనాథాశ్రమంలో జరిగే కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు తదితరాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. జనగామ జిల్లా జాఫర్‌గఢ్‌లో జరుగుతున్న ఈ పరిణామాలు సంచలనం రేపుతున్నాయి. ఎన్ఐఏ అధికారులు ఒక అనాథాశ్రమంపై దృష్టి సారించడం, 'ఉపా' చట్టం కింద చర్యలు తీసుకోవడం ఈ కేసు తీవ్రతను తెలియజేస్తోంది.

# కుంభమేళాకు మించి మహాజాతర




మొదటి పేజీ తరువాయి

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ, గత జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ.150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్క-సారలమ్మ జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయస్థాయిలో మంచి పేరు తీసుకు రావాలని అడ్లూరి పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలు,సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ.150కోట్లతోపాటు గద్దెల పునరుద్ధరణ పనులకు రూ.101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్టు అన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్సులు, హెచ్‌ఓడీలతో ప్రత్యేకంగా వాట్స్-అప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక ద్రుష్టి సాధించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు. ఈ సందర్భంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. ఈసారి జాతరకు దాదాపు మూడు కోట్ల మంది హాజరవుతారని అంచనా వేసినట్లు తెలిపారు. తదితర ప్రారంభానికి ముందే దాదాపు 30 శాతం భక్తులు సందర్శిస్తారని అన్నారు. జాతర సమయంలో 60 శాతం నుండి 65 శాతం వరకు, జాతర అనంతరం 5 శాతం భక్తులు మేడారం సందర్శిస్తారని వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్షణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణరావులు ఆవిష్కారించారు.








# పరేడ్ గ్రౌండ్స్ వేదికగా కైట్ ఫెస్టివల్

## 19 దేశాల నుంచి కైట్ ప్లేయర్స్ హాజరు

**హైదరాబాద్, జనవరి 13:** కనువిందు చేసే కైట్లు, నోరూరించే స్వీట్లతో.. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ స్వీట్స్ అండ్ కైట్స్ ఫెస్టివల్ మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం నగర వాసులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. తెలంగాణా పర్యాటక శాఖ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న ఈ గ్రాండ్ ఈవెంట్‌కు దాదాపు 19 దేశాల నుంచి కైట్ ప్లేయర్స్ హాజరయ్యారు. ఇక దేశంలోని వివిధ నగరాలకు చెందిన దాదాపు 50 మంది నేషనల్ కైట్ ప్లేయర్స్, జంట నగరాలతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన యువత సైతం భారీగా ఈ పంతగులు ఎగురవేసే కార్యక్రమానికి హాజరైంది. చిన్న స్థాయి నుంచి భారీ గాలి పటాలను పరేడ్ గ్రౌండ్స్ నుంచి ఎగురవేస్తున్నారు. థాయ్‌లాండ్, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, నైజీరియా, కెనడా, జపాన్, ఫ్రాన్స్, ఇటలీ, రష్యా, స్విట్జర్లాండ్, మలేషియా తదితర దేశాలకు చెందిన కైట్స్‌తో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇవి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటున్నాయి. మరోవైపు స్వీట్ ఫెస్టివల్‌లో భాగంగా 60స్టాల్స్ ఏర్పాటు చేశారు. దాదాపు 200 మంది పోలీసులతో పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటుచేశారు. కైట్‌ఫెస్టివల్ 3రోజుల పాటు అంటే.. జనవరి 13 నుంచి 15వ తేదీ వరకు జరగనుంది. ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇక హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్‌ను హైదరాబాద్ శివార్లలోని మూడు ప్రదేశాలలో నిర్వహిస్తున్నారు. ఉదయం, సాయంత్రం పరేడ్ గ్రౌండ్స్‌లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. జనవరి 16 నుంచి 19వ తేదీ వరకు సాయంత్రం 4:00 నుంచి రాత్రి 9:00 గంటల వరకు వీటిని నిర్వహించనున్నారు.






# పది నిముషాల ఛాలెంజ్‌కు చెక్

## గిగ్ వర్కర్లపై ఒత్తిడి తగ్గించే విధంగా కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, జనవరి 13:** టెన్ మినట్స్ ఛాలెంజ్‌పై కేంద్రం తీవ్రంగా స్పందించింది. దీనిని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల బ్లింకిట్, జెప్టో, ఇతర క్విక్ కామర్స్, ఫుడ్ డెలివరీ సంస్థలు కేవలం పది నిమిషాల్లో డెలివరీ సదుపాయాన్ని అందిస్తున్నామని ప్రకటనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నిర్ణయంపై గిగ్ వర్కర్స్(డెలివరీ ఏజెంట్స్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల రిపేర్, ట్రాఫిక్ వల్ల తమకు ఇబ్బందులు కలుగుతున్నాయని వాపోతున్నారు. ఈ అంశంపై కేంద్రం ప్రభుత్వం తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. క్విక్ కామర్స్ ప్లాట్ ఫామ్‌లైన బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ సంస్థలకు '10 నిమిషాల డెలివరీ' విధానం తొలగించాలని కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది.కేంద్ర కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవీయ.. బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ సహా ఇతర క్విక్ కామర్స్ ప్రతినిధులతో సమావేశమై డెలివరీ భాగస్వాముల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని చర్చించారు. కేంద్రం ఆదేశాల మేరకు బ్లింకిట్ వంటి ఈ-కామర్స్ ఫాట్ ఫామ్‌లు 10 నిమిషాల డెలవరీ క్లెయిమ్‌లను తొలగించినట్లు సమాచారం. ఇతర కంపెనీలు తమ బ్రాండ్ ప్రకటనలు, సోషల్ మీడియా ఎ÷-లాట్ ఫామ్‌ల నుంచి ఈ డెలివరీ ప్రకటన తొలగిస్తామని ప్రభుత్వానికి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. డెలివరీ ఏజెంట్లు ఇటీవల చేస్తున్న ఆందోళన దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోవడం గిగ్ వర్కర్లకు ఊరట కలుగినట్టు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# మహిళా ఐఏఎస్ఇష్యూపై సజ్జనార్‌తో సిట్

మొదటి పేజీ తరువాయి

తాజాగా ఓ మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచే విధంగా వార్తలు టెలికాస్ట్ చేసిన వ్యవహారంలో హైదరాబాద్ సీసీఎస్‌లో మరో కేసు నమోదైంది. ఈ కేసులో రెండు తెలుగు న్యూస్ ఛానల్స్, ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేశ్ రంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ రెండు కీలక కేసుల్లో దర్యాప్తు బాధ్యతను సిట్‌కు అప్పగించారు. నారాయణపేట జిల్లా మద్దూర్, హైదరాబాద్ సీసీఎస్‌లో నమోదైన కేసులపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటుచేసింది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో 8 మందితో సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ శివధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కావలి వెంకటేశ్ అనే వ్యక్తి సీఎం ఫొటోలను అసభ్యకరంగా రూపొందించి వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశాడు. మహిళా ఐఏఎస్‌ను కించపరుస్తూ వార్తలను ప్రచారం చేయడంపై సీసీఎస్‌లో కేసు నమోదు చేశారు. ఐఏఎస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు రెండు తెలుగు న్యూస్ ఛానళ్లతో పాటు ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు పెట్టారు. ఈ రెండు కేసుల వ్యవహారంపై సిట్ దర్యాప్తు చేయనుంది. సిట్‌లో సభ్యులుగా నార్త్ రేంజ్ జాయింట్ సీపీ శ్వేత, చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్, హైదరాబాద్ అడ్మిన్ డీసీపీ వెంకటలక్ష్మి, సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు, విజిలెన్స్ అదనపు ఎస్పీ ప్రతాప్, సీసీఎస్ ఏసీపీ గురు రాఘవేంద్ర, సైబర్‌సెల్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రెడ్డి, సైబర్‌సెల్ ఎస్సై హరీశ్ ఉన్నారు.



# గాంధీపేరుతో కాంగ్రెస్ నీచ రాజకీయం

- పథకాలతో సహా అన్నిటికి ఇందిరా, రాజీవ్ పేర్లేనా
- వాల్మీకి-అంబేడ్కర్ పేరున్న పథకం పేరు ఎందుకు మార్చారు
- కాంగ్రెస్ రాజకీయాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి
- కరీంనగర్ మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరేస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు



**కరీంనగర్, జనవరి 13:** ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ చేస్తున్న రాజకీయాన్ని నీచ రాజకీయంగా కేంద్రమంత్రి బండి సంజయ్ అభివర్ణించారు. వాల్మీకీ-అంబేద్కర్ ఆవాస్ యోజన (వాంబే) పేరుతో వాజ్‌పేయి తీసుకొచ్చిన ఇండ్ల పథకాన్ని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. వాల్మీకీ, అంబేద్కర్ పేర్లు తొలగించి ఇందిరా ఆవాస్ యోజనగా ఎందుకు మార్చారని, ఇది ఆ మహానుభావులను అవమానించడం కాదా అని విమర్శించారు. అలాగే గతంలో ఎన్టీఆర్ టెర్మినల్‌గా ఉన్న హైదరాబాద్ విమానాశ్రయ టెర్మినల్ పేరును తీసేసి రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా ఎందుకు మార్చారని బండి సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన.. గాంధీ పేరును వాడుకున్నారే తప్ప మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని కాంగ్రెస్ నేతలు పాతరేసి ఆయన ఆత్మను క్షోభకు గురిచేశారని ఆరోపించారు. వారసత్వ రాజకీయాలను గాంధీ వ్యతిరేకించారని గుర్తుచేశారు. అలాగే ఆయన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలపై స్పందించారు. రాముడి బాటలో నడుస్తామని, రాముడి ఆలయాలను నిర్మిస్తామని తాము చెప్పినప్పుడు కాంగ్రెస్‌కు నొప్పి ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. ఉపాధి కూలీల వేతనాలను కూడా సకాలంలో ఇవ్వలేని కాంగ్రెస్ నేతలు మాట్లాడటం విడ్డూరమని విమర్శించారు. అర్బన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు మొత్తం రూ. 50 కోట్లు విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇందులో కేంద్ర వాటా రూ. 40 కోట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈసారి కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరేయడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. అన్ని పార్టీల నేతలు బీజేపీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. అవినీతి ఆరోపణలు లేదా రౌడీషీట్లు ఉన్నవారిని పార్టీలోకి తీసుకోమని తేల్చిచెప్పారు. ప్రజలకు మంచి జరుగుతుంటే కాంగ్రెస్‌కు ఎందుకు అక్కసు అని ప్రశ్నించిన బండి సంజయ్, గ్రామాల్లో ఆస్తులు నిర్మించడం తప్పా? రైతులకు మేలు చేసే పథకం కాదా? తెలంగాణకు అదనంగా రూ. 340 కోట్లు వస్తుంటే వద్దంటారా? అంటూ నిలదీశారు. వీబీజీ రామ్ జీ పథకం కావాలా? వద్దా? కాంగ్రెస్ స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. 'వీబీ జీరామ్ జీ' పథకంతో ఉపాధి కూలీల ఆదాయం రెట్టింపు అవుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 'ఈ పథకం ద్వారా ఏడాదికి 200 రోజుల ఉపాధి దొరుకుతుంది. పనుల విషయంలో కేంద్రం జోక్యం ఉండదు. ఈ పథకం కోసం గతంలో కంటే అదనంగా రూ. 17 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. తెలంగాణలో ఈ పథకం అమలుకు అదనంగా రూ. 340 కోట్లు ఇవ్వబోతున్నాం. రైతులకు న్యాయం చేసేలా దీన్ని తీసుకొచ్చాం. వ్యవసాయ సీజన్‌లో ఈ పథకం పనులు జరగవు. దీంతో కూలీలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునే అవకాశమే లేదు



- బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యతు లేదు.. రాదు
- కేసీఆర్ కుటుంబ అవినీతిపై కవిత వ్యాఖ్యలే నిదర్శనం
- మీడియాతో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్, జనవరి 13: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారంటూ కొద్దిరోజులుగా వస్తున్న వార్తలపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తోసిపుచ్చుతూ.. అలాంటిదేమీ లేదని అన్నారు. మంగళవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశమే లేదని స్పష్టం చేశారు. తెలంగాణాలో బీఆర్ఎస్ పార్టీకి గతం తప్ప.. భవిష్యత్తు లేదంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబ అవినీతి గురించి కవిత నిజాలు చెప్తున్నారన్నారు. తాము చేసిన ఆరోపణలపై కవిత సమాధానం రూపంలో రుజువైందని చెప్పారు. కవిత మాటలతో కేసీఆర్ అవినీతి నిజమని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆయన చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణా ప్రయోజనాలే ముఖ్యమని.. ఒక్క నీటిబొట్టును కూడా వదలమని తేల్చిచెప్పారు. అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీల విషయంలో మంచి స్పందన వస్తోందని నమ్ముతున్నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో కార్పొరేషన్ ఛైర్మన్లను భర్తీ చేస్తామని ప్రకటించారు. పదవులు తక్కువ అయ్యాయని... ఆశావహులు ఎక్కువ అయ్యారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ తరఫున ఒక కమిటీ వేస్తామని.. సర్వేల ఆధారంగా టికెట్లు ఇస్తామని చెప్పారు. గెలిచే అభ్యర్థులకే టికెట్ ఇస్తామని మహేశ్ కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుపై పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బీజేపీని తెలంగాణాలో నమ్మే పరిస్థితి లేదన్నారు మహేశ్ కుమార్. మత రాజకీయాలు రాష్ట్రంలో నడవవని అన్నారు. రాముడికి, బీజేపీకి సంబంధమేంటి అని ఆయన ప్రశ్నించారు. తాము హిందూ ఆచారాలను పాటిస్తామని.. కానీ హిందూ సెంటిమెంట్‌తో ఓట్లు అడగమని తెలిపారు. తనకు, సీఎం రేవంత్ మధ్య మంచి సాన్నిహిత్యం ఉందన్నారు పీసీసీ చీఫ్. మంత్రులకు, సీఎంకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని మహేశ్ తేల్చిచెప్పారు. ఇతర మంత్రుల శాఖల్లో ముఖ్యమంత్రి తలదూర్చరన్నారు. మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నారని వెల్లడించారు. డీ సెంట్రలైజేషన్ కోసమే మేడారంలో క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేస్తున్నారని పీసీసీ చీఫ్ తెలిపారు. కేసీఆర్.. కుమారుడికి ఒక జిల్లా, కూతురికి ఒక జిల్లా, అల్లుడికి ఒక జిల్లా ఇచ్చారని పీసీసీ చీఫ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ అశాస్త్రీయంగా జిల్లాలను విభజించారని మండిపడ్డారు. శాస్త్రీయంగా జిల్లాల పునర్విభజన చేయాలని కమిటీ వేస్తున్నామని తెలిపారు. సికింద్రాబాద్‌ను ఎవరు ముట్టుకున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ గాబరాపడుతున్నారని ప్రశ్నించారు. వ్యక్తిగత జీవితాలతో ఆడుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. మహిళా అధికారులపై ఆధారాలు లేకుండా వార్తలు రాస్తే ఎంత ఇబ్బంది పడతారో అర్థం చేసుకోవాలన్నారు. సోషల్ మీడియాను కట్టడి చేయాలన్నారు. పదేళ్లలో వచ్చిన ఉద్యోగాలు ఎన్ని.. రెండేళ్లలో ఇచ్చిన ఉద్యోగాలు ఎన్నో నిరుద్యోగులు అర్థం చేసుకోవాలని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# వైద్యారోగ్య శాఖలో త్వరలో ఖాళీల భర్తీ

**జాబ్ నోటిఫికేషన్స్ ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడి**

**ఉగాది నాటికి సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభిస్తామన్న దామోదర**





**హైదరాబాద్, జనవరి 13:** నిరుద్యోగులకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గుడ్ న్యూస్ చెప్పారు. వైద్యారోగ్య శాఖలో త్వరలోనే మరిన్నీ జాబ్ నోటిఫికేషన్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆరోగ్య శాఖలో గత రెండేళ్లలోనే సుమారు 10 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని.. ఇంకో 7 వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ అవుతున్నాయని చెప్పారు. మంగళవారం సనత్‌నగర్ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉగాది నాటికి సనత్‌నగర్ టిమ్స్‌ను ప్రారంభిస్తామని చెప్పారు. హాస్పిటల్ బిల్డింగ్ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని.. ఎలక్ట్రికల్ వర్క్స్ కొన్ని పూర్తి కావాల్సి ఉందని తెలిపారు. ఆపరేషన్ థియేటర్లు, డయాగ్నస్టిక్స్, ఇతర ఎక్విప్‌మెంట్ ఏర్పాటు కూడా చివరి దశలో ఉందన్నారు. ఇప్పటికే అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎంఆర్ఐ వంటి భారీ యంత్రాల ఫిట్టింగ్ పూర్తయిందని తెలిపారు. మాది ప్రచార ఆర్భాటం ఉండదని.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే మా ఆరాటమని పేర్కొన్నారు. అన్నిరకాలుగా పూర్తి స్థాయి సౌకర్యాలతో ఉగాది నాటికి పేషెంట్లకు ఇక్కడ వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. వెయ్యి బెడ్ల ఈ హాస్పిటల్‌లో అన్నిరకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. గుండె సంబంధిత వ్యాధుల చికిత్సలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా సనత్‌నగర్ టిమ్స్ ఉంటుందని.. ఇక్కడే అవసరమైన రీసెర్చ్ జరుగుతుందని పేర్కొన్నారు. ఇక్కడే అత్యాధునిక ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అన్నిరకాల అవయవమార్పిడి సర్జరీలు చేసేలా అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో తెస్తున్నామన్నారు. డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందికి ఎలాంటి కొరత ఉండదని తెలిపారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

**70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్, జనవరి 13 :** ధాన్యం కొనుగోలులో తెలంగాణ రికార్డు సృష్టించిందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముందెన్నడూ లేని రీతిలో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రికార్డు నెలకొల్పిందని అన్నారు. 2025-26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ముందెన్నడూ లేని రీతిలో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని అన్నారు. గతంలో కొనుగోలు చేసిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డును ఈ ఖరీఫ్ సీజన్‌లో అధిగమించిందని చెప్పారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో చారిత్రక మైలురాయి అని అభివర్ణించారు. పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖలు సమన్వయం చేసుకోవడంతోపాటు రాష్ట్ర రైతుల భాగస్వామ్యంతోనే ఈ రికార్డు సాధ్యమైందని స్పష్టం చేశారు. ధాన్య సంపదకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండగ చేసుకుంటున్న రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 32.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డు రకం కాగా, 38.37 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలని మంత్రి వివరించారు. తెలంగాణలో



సాధించిన దిగుబడికిగాను రాష్ట్రవ్యాప్తంగా 13.97 లక్షల మంది రైతులకు మద్దతు ధర అందించామన్నారు.

# సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలపై నొచ్చుకున్న తలసాని

**ఆవేశంతో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా**

**సికింద్రాబాద్‌పై రాజీలేని పోరాటం చేస్తాం**

**ఈ నెల 17న శాంతి ర్యాలీ చేపడున్నట్లు తలసాని ప్రకటన**



**హైదరాబాద్, జనవరి 13:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారడంతో. దీనిపై తలసాని స్పందిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డిపై తాను చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు. మంగళవారం నాడు తలసాని మాట్లాడుతూ.. 'సికింద్రాబాద్‌ను ముక్కలు ముక్కలుగా చేస్తే ముక్కలుగా చేస్తా' అనే మాటల్లో ఆవేశం తప్ప వేరే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారంటే తనకు గౌరవం ఉందని ఆయన తెలిపారు. తమ ప్రాంతాన్ని కాపాడుకోవడం తప్ప వేరే ఉద్దేశం లేదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలుసుకోవాలని సూచించారు. 220ఏళ్ల చరిత్ర గల సికింద్రాబాద్ ఇమేజ్‌ను దెబ్బతీసే కుట్రలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం పోరాటం చేస్తున్నామని వివరించారు. సికింద్రాబాద్‌ను ప్రత్యేక కార్పొరేషన్‌గా ప్రకటించి తీరాల్సిందేనని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. ఈ అంశంపై నిరసనగా ఈ నెల 17న భారీ శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ర్యాలీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమై క్లాక్ టవర్, ప్యాట్నీ, ప్యారడైజ్ మీదుగా ఎంజీ రోడ్‌లోని గాంధీ విగ్రహం వరకు సాగుతుందని వెల్లడించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సికింద్రాబాద్ ప్రత్యేక కార్పొరేషన్ ప్రకటన సాధించేందుకు ఈ ర్యాలీ నిర్వహించనున్నట్లు తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్‌ను ముట్టుకోవడం లేదని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని.. కానీ సికింద్రాబాద్‌లోని పలు పోలీస్ స్టేషన్లు మల్కాజిగిరి జోన్లో కలిపింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు తలసాని. అలాగే సికింద్రాబాద్ పరిధిలోని పలు డివిజన్‌లను మల్కాజిగిరి జోన్ పరిధిలోని బోయిన్ పల్లి సర్కిల్‌లో చేర్చారని ఆరోపించారు. సికింద్రాబాద్ జీహెచ్ఎంసీలోనే ఉందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన తప్పుడు ప్రకటన ప్రజలను మభ్యపెట్టడానికే అంటూ విమర్శించారు.

# జనగామ జిల్లాలను రద్దు చేస్తే అగ్నిగుండమే

**ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర రెడ్డి హెచ్చరిక**



**జనగామ, జనవరి 13:** జిల్లాల పునర్వ్యవస్థీకరణ పేరుతో జనగామ జిల్లాను రద్దు చేయాలని చూస్తే జిల్లా అగ్నిగుండం అవుతుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. జనగామలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ఆరు జిల్లాలను కలిపి తిరిగి వరంగల్ జిల్లాగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలు నాయుని రాజేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పోరాడి సాధించుకున్న జనగామ జిల్లాను రద్దు చేయాలని చూస్తే ఇక్కడి ప్రజలు ఊరుకోరన్నారు. జిల్లాకు సర్వాయి పాపన్న పేరును పెడతామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి, ఇప్పుడు ఏకంగా జిల్లానే లేకుండా చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. కడియం శ్రీహరి ముందు నుంచీ జనగామ జిల్లాను వ్యతిరేకించారని గుర్తు చేశారు. జనగామ జిల్లాను మూసేయాలని చూస్తే ప్రభుత్వమే మూత పడుతుందన్నారు. జనగామ జిల్లాను వరంగల్ కమిషనరేట్ పరిధి నుంచి తొలగించి ప్రత్యేకంగా ఎస్పీని కేటాయించాలన్నారు.

# బెట్టింగ్ యాప్‌కు మరో యువకుడు బలి

**చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణం**

**నిజామాబాద్, జనవరి 13:** బెట్టింగ్ యాప్‌లను కట్టడి చేసేందుకు ప్రభుత్వం తన వంతు ప్రయత్నాలు చేస్తున్నా యువత మాత్రం పట్టించుకోవడం లేదు.. ఈ తరహా యాప్‌ల బారినపడవద్దంటూ యువతను గట్టిగా హెచ్చరిస్తోంది. అయినప్పటికీ కొందరు యువత వాటి కారణంగా బలవంతంగా ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా ఈ తరహా ఘటన నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కూనెపల్లిలో చోటు చేసుకుంది. 22 ఏళ్ల సంజయ్.. ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఆడడం కోసం భారీగా అప్పు చేశాడు. ఆ అప్పులు తీర్చాలంటూ అతడిపై ఒత్తిడి అధికమైంది. తాను బెట్టింగ్ కోసం భారీగా అప్పులు చేసిన విషయాన్ని కుటుంబ సభ్యులకు చెబితే.. తిడతారని సంజయ్ భయపడ్డాడు. దాంతో తీవ్ర ఆందోళన చెందిన అతడు గత్యంతరం లేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనతో అతడి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. సంజయ్ బలవన్మరణంపై పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి.. అతడి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బెట్టింగ్ యాప్‌ల బారినపడి.. తెలుగు రాష్టాల్లో వందల మంది యువకులు ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. మరోవైపు బెట్టింగ్ యాప్‌ల ప్రచారం కేసులో పలువురు టాలీవుడ్ నటులను ఇప్పటికే సీఐడీ, సిట్ అధికారులు విచారించారు.. మరికొందరిపై ఇంకా విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే ప్రకాశ్ రాజ్, రాణా, మంచు లక్ష్మీ తదితరులను సీఐడీ అధికారులు పలుమార్లు విచారించిన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణ ఇంకా కొనసాగుతోంది. బెట్టింగ్ యాప్‌ల జోలికి వెళ్లవద్దంటూ యువతకు టాలీవుడ్ నటులు స్పష్టమైన సూచనలు చేసిన విషయం విదితమే.

# ప్రారంభానికి సిద్ధంగా ప్రధాని కార్యాలయం

## సర్వాంగ సుందరంగా రూపు దిద్దుకున్న కొత్త ఆఫీస్

## సేవాతీర్థ్‌లోకి త్వరలోనే మారనున్న మోడీ

**న్యూఢిల్లీ :** ఢిల్లీలో ప్రతిష్టాత్మక సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన ప్రధానమంత్రి కొత్త కార్యాలయం ప్రారంభానికి సిద్ధ మైంది. రైసినా హిల్ సమీపంలో అత్యాధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకున్న ఈ భవన సముదాయంలోకి ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెలలోనే మారే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. నిర్మాణ దశలో 'ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్' గా పిలిచిన ఈ సముదాయానికి కేంద్ర ప్రభుత్వం 'సేవా తీర్థ్' అని నామకరణం చేసింది. ఈ ప్రాంగణంలో మొత్తం మూడు మెయిన్ బిల్డింగులు ఉన్నాయి. ఒకదాంట్లో ప్రధానమంత్రి కార్యాలయం(పీఎంవో) ఉంటుంది. రెండో భవనం నుంచి కేబినెట్ సెక్రటేరియెట్ విధులు సాగుతాయి. మూడో భవనంలో జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్(ఎన్ఎస్‌సీఎస్)తో పాటు జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ కార్యాలయం ఉంటుంది. కొత్త కార్యాలయంలో విదేశీ ప్రముఖులు, అతిథులతో సమావేశమయ్యేందుకు వీలుగా హై-ఎండ్ రూమ్‌లను రూపొందించారు. ఇవి అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉండటమే కాకుండా.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉన్నాయి. ముఖ్యంగా కేబినెట్ సమావేశాల కోసం ఒక హాలును సిద్ధం చేశారు. అధికారుల మధ్య సమన్వయం పెంచేందుకు 'ఓపెన్ ఫ్లోర్' మోడల్‌ను ఇక్కడ అమలుచేస్తున్నారు. కాగా.. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రధానమంత్రి కార్యాలయం సౌత్ బ్లాక్ నుంచే పనిచేస్తున్నది. తాజా మార్పుతో దశాబ్దాల చరిత్రకు తెరపడనుంది. నార్త్ బ్లాక్, సౌత్ బ్లాక్‌లలో ఉన్న హోం, ఫైనాన్స్, విదేశీ వ్యవహారాలు, రక్షణ శాఖలు ఇప్పటికే కొత్తగా నిర్మించిన 'కర్తవ్య భవన్' కు తరలివెళ్లాయి. ఖాళీ అయిన ఈ పురాతన కట్టడాలను భారీ మ్యూజియంగా మార్చనున్నారు. సేవా తీర్థ్ సమీపంలోనే ప్రధాని కొత్త నివాసం కూడా నిర్మాణం అవుతున్నది. ప్రస్తుతం 7 లోక్ కల్యాణ్ మార్గ్‌లో ఉన్న ప్రధాని నివాసాన్ని కూడా అక్కడికే మార్చనున్నారు.

# పది నిముషాల ఛాలెంజ్‌కు చెక్

## గిగ్ వర్కర్లపై ఒత్తిడి తగ్గించే విధంగా కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ :** టెన్ మినట్స్ ఛాలెంజ్‌పై కేంద్రం తీవ్రంగా స్పందించింది. దీనిని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల బ్లింకిట్, జెప÷-టో ఇతర క్విక్ కామర్స్, ఫుడ్ డెలివరీ సంస్థలు కేవలం పది నిమిషాల్లో డెలివరీ సదుపాయాన్ని అందిస్తున్నామని ప్రకటనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నిర్ణయంపై గిగ్ వర్కర్స్(డెలివరీ ఏజెంట్స్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల రిపేర్, ట్రాఫిక్ వల్ల తమకు ఇబ్బందులు కలుగుతున్నాయని వాపోతున్నారు. ఈ అంశంపై కేంద్రం ప్రభుత్వం తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. క్విక్ కామర్స్ ప్లాట్ ఫామ్‌లైన బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ సంస్థలకు '10 నిమిషాల డెలివరీ' విధానం తొలగించాలని కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది.కేంద్ర కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవీయ.. బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ సహా ఇతర క్విక్ కామర్స్ ప్రతినిధులతో సమావేశమై డెలివరీ భాగస్వాముల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని చర్చించారు. కేంద్రం ఆదేశాల మేరకు బ్లింకిట్ వంటి ఈ-కామర్స్ ఫాట్ ఫామ్‌లు 10 నిమిషాల డెలివరీ క్లెయిమ్‌లను తొలగించినట్లు సమాచారం. ఇతర కంపెనీలు తమ బ్రాండ్ ప్రకటనలు, సోషల్ మీడియా ఎ÷-లాట్ ఫామ్‌ల నుంచి ఈ డెలివరీ ప్రకటన తొలగిస్తామని ప్రభుత్వానికి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. డెలివరీ ఏజెంట్లు ఇటీవల చేస్తున్న ఆందోళన దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోవడం గిగ్ వర్కర్లకు ఊరట కలుగినట్టు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# ఇరాన్ ఆందోళనల్లో భారీగా మరణాలు

## వేలల్లో ఉంటుందన్న వార్తలతో ఆందోళన

**న్యూఢిల్లీ :** ఇరాన్‌లో అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనల్లో భారీ సంఖ్యలో మరణాలు చోటుచేసుకున్నట్లు ఆందోళన కలుగుతోంది. ఇప్పటివరకు ఆరు వందల మందికి పైగా చనిపోయినట్లు అధికారిక సమాచారం రాగా.. ఈ సంఖ్య రెండు వేల వరకు ఉండొచ్చని ఇరాన్ అధికారులు సంకేతాలిచ్చారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనల్లో పౌరులతో పాటు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు ఓ అంతర్జాతీయ మీడియా సంస్థతో ఇరాన్ అధికారులు వెల్లడించారు. అక్కడ పెరుగుతోన్న హింస చాలా భయపెడుతోందని ఐరాస మానవ హక్కుల సంఘం కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఇదే సమయంలో ఇరాన్‌కు చెందిన వెబ్‌సైట్ మాత్రం ఇటీవల ఆందోళనల్లో పది వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సంచలన కథనంలో పేర్కొంది. ఈ మరణాల వెనక ఉగ్రవాదులు ఉన్నారని ఆరోపించారు. మరోవైపు ఇటీవల ఘర్షణల్లో 12 వేల మంది చనిపోయినట్లు 'ఇరాన్ ఇంటర్నేషనల్' కథనం పేర్కొంది. భద్రతా సంస్థలు, అధ్యక్ష కార్యాలయం, ప్రత్యక్ష సాక్షులు, వైద్యాధికారులు.. తదితర వర్గాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ అంచనా వేసినట్లు తెలిపింది. జనవరి 8, 9 తేదీల్లోనే ఈ మరణాలు చోటుచేసుకున్నాయని, ఓ ప్రణాళిక ప్రకారమే ఈ హింసాత్మక ఘటనలు జరిగాయని వెల్లడించింది. ఆధునిక ఇరాన్ చరిత్రలో ఈ తరహా హింస ఎన్నడూ చోటుచేసుకోలేదని పేర్కొంది. దేశవ్యాప్తంగా 31 ప్రావిన్సుల్లో 600లకుపైగా ప్రదేశాల్లో నిరసనలు కొనసాగినట్లు అమెరికా కేంద్రంగా నడిచే మానవ హక్కుల కార్యకర్తల వార్తా సంస్థ పేర్కొంది. వందలాది మంది మృతి చెందగా, 10వేలకు పైగా నిరసనకారులను అక్కడి పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపింది. అయితే, ఈ భయంకరమైన హింసాత్మక ఘటనలు ఇలాగే కొనసాగితే చాలా కష్టమని.. ఇరాన్ పౌరుల న్యాయమైన డిమాండ్లను తప్పక వినాల్సిందేనని ఐరాస మానవ హక్కుల హైకమిషన్ పేర్కొంది. మరణాలు వందల సంఖ్యలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయని ఆ సంస్థ అధికార ప్రతినిధి జెరెమీ లారెన్స్ పేర్కొన్నారు. అంతేకాదు.. అరెస్టైన వారిలో అనేక మందికి మరణశిక్ష పడవచ్చనే ఆందోళన వ్యక్తం చేశారు.

# ఆగని బంగారం పరుగులు

## రోజురోజుకూ గరిష్ఠ ధరలు నమోదు

**న్యూఢిల్లీ :** వరుసగా పెరుగుతూ వస్తున్న బంగారం, వెండి ధరలు మంగళవారం కూడా భారీ పెరుగుదల నమోదు చేశాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారం, వెండిపై మదుపర్లు దృష్టి సారిస్తున్నారు. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం, వెండి ధరల డిమాండ్‌కు కారణంగా కనిపిస్తోంది.

ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం 6:30 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1,42,160కి చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,30,310కి చేరింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 1,42,310కి చేరుకోగా, 22

క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1,30,460కి చేరుకుంది. మరోవైపు వెండి కూడా భారీగా పెరిగింది. ఈ నేపథ్యంలో దేశంలోని పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు అమాంతంగా పెరిగాయి.

# వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే!

- ఒక్కరిని కరిచినా బాధ్యత వహించాల్సిందే
- అందుకు విధించే జరిమానాలకు సిద్ధంగా ఉండండి
- వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారు కూడా దోషులే
- ఘాటు హెచ్చరిక చేసిన సుప్రీం కోర్టు




**న్యూఢిల్లీ :** వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై భారీ జరిమానాలు వేస్తామని హెచ్చరిం చింది. ప్రతి కుక్క కాటు కు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టంచేసింది. వీధి కుక్కల బెడదను నివారించేందుకు రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రతి కుక్క కాటుకు, కుక్కల దాడిలో జరిగిన ప్రతి మరణానికి గానూ ఆయా రాష్ట్రాలపై మేం నిర్దేశించిన భారీ పరిహారాలను చెల్లించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది.కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఏదైనా సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే.. అప్పుడు ఎవరిని బాధ్యుల్ని చేయాలి? ఆ ప్రాణనష్టానికి సదరు సంస్థ బాధ్యత వహించదా అని ప్రశ్నించింది. ఇక, వీధికుక్కలకు ఆహారం పెట్టే వారి గురించి మాట్లాడుతూ.. మీకు శునకాలపై అంత ప్రేమ ఉంటే.. వాటిని మీ ఇంటికి తీసుకెళ్లి పెంచుకోండి. వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని అంటున్నారు. మీ భావోద్వేగం కేవలం కుక్కల పైన మాత్రమేనా? మేం మనుషుల గురించి కూడా సమానంగా ఆందోళన చెందుతున్నాం. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయపెట్టే పరిస్థితిని మేం ఆమోదించబోం అని ధర్మాసనం వెల్లడించింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల దాడుల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో గతేడాది నవంబరులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల సమీపంలోని వాటిని షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది.



# ఇరాన్‌తో వ్యాపార దేశాలపై ట్రంప్ అక్కసు

## 25 శాతం సుంకాల విధిస్తామని తాజాగా హెచ్చరిక

## ట్రంప్ బెదిరింపులకు లొంగబోమన్న ఖొమేనీ

**వాషింగ్టన్ :** ఆర్థిక సంక్షోభం, అంతర్గత తిరుగుబాటు సమస్యలతో సతమతమవుతున్న ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో పిడుగు వేశారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై 25 శాతం సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. ఆమెరికా జోక్యం, ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ సుప్రీం లీడర్ ఆయుతొల్లా ఖమేనీ తాజాగా స్పందించారు. ఆమెరికాకు వార్నింగ్ ఇస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. శత్రువుల ముందు తలొగ్గేది లేదని గతంలో పలుసార్లు చాటి చెప్పాం. ఇప్పటికైనా అమెరికా మోసపూరిత చర్యలకు దూరంగా ఉండాలి. మా దేశానికి ద్రోహం చేస్తున్న కిరాయి మూకలపై ఆధారపడడం మానెయ్యాలి. ఇరాన్ చాలా బలమైన, శక్తివంతమైన దేశం. శత్రువు గురించి మాకు తెలుసు. వారిని ఎలా ఎదుర్కోవాలో మాకు తెలుసు. వారిని ఎదుర్కోవడానికి మేం ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటాం' అని ఖమేనీ పోస్ట్ చేశారు. ప్రజలు చేస్తున్న నిరసనలు హింసాత్మకంగా మారడంతో ఇరాన్‌పై సైనిక చర్యను చేపట్టడం గురించి అమెరికా ఆలోచిస్తోంది. ఇరాన్‌పై వైమానిక దాడులు చేయడం ఒక ఆప్షన్‌గా ఉందని ట్రంప్ యంత్రాంగం ఇటీవల ప్రకటించింది. అలాగే ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు తాజాగా ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాల్లో చైనా, తుర్కియే, యూఏఈ, భారత్ ముందు వరుసలో ఉన్నాయి.

# బెంగళూరులో దారుణ ఘటన

## కామంతో యువతిపై టీనేజర్ దాడి

## తిరస్కరించడంతో చంపేసి ఇంటికి నిప్ప

## దర్యాప్తులో బయటపడ్డ అసలు వ్యవహారం





**బెంగళూరు :** బెంగళూరులో దారుణ ఘటన వెలుగు చూసింది. పక్కింట్లో ఉన్న ఓ అమ్మాయిపై బలాత్కారానికి పాల్పడ్డ ఇంటర్ విద్యార్థి, ఆమె తిరస్కరించడంతో కత్తితో పొడిచి చంపాడు. అంతేగాకుండా ఇంటిని తగులబెట్టాడు. అంతా అగ్నిప్రమాదమని భావించినా, పోలీసుల దర్యాప్తులో అసలు నిజం బయటపడింది. చిరుప్రాయంలోనే ఆ య-ువకుడి ఆలోచనలు అదుపు తప్పాయి. పక్కింటి యువతి ఒంటరిగా ఉన్నవేళ కామంతో అఘాయిత్యానికి తెగించాడు. ఆమె ప్రతిఘటించడంతో చివరకు హత్య చేసి, ఆధారాలు చెరిపేసేందుకు ఇంటికే మంటపెట్టాడు. ఆమె అగ్ని ప్రమాదంలో మరణించినట్లుగా తొలుత భావించినప్పటికీ.. పోస్టుమార్టం నివేదిక, సాంకేతిక ఆధారాలతో యువకుడి పాత్ర బయటపడింది.బెంగళూరులో జరిగిన ఈ దారుణంపై పోలీసుల కథనం.. కర్ణాటకలోని మంగళూరుకు చెందిన షర్మిల కుశాలప్ప (34) బెంగళూరులోని ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో ఇంజినీర్‌గా పని చేసేవారు. రామ్మూర్తినగర ఠాణా పరిధి సుబ్రహ్మణ్య లేఅవుట్‌లోని ఓ ఫ్లాట్‌లో తన స్నేహితుడితో కలిసి ఉండేవారు. ఈనెల 3న షర్మిల ఒంటరిగా ఉన్నవేళ ఫ్లాట్‌లో ఆకస్మికంగా మంటలు చెలరేగగా, ఆమె మరణించినట్లు ఫిర్యాదు అందింది. పోలీసులూ ఆ కోణంలోనే దర్యాప్తు చేపట్టారు. అయితే, ఇది సాధారణ మరణం కాదని ఫోరెన్సిక్ నివేదికలో తేలింది. ఆమె శరీరానికి నిప్పు అంటుకోకముందే చేతిపై గాయాలయ్యాయని, ఆపై ఊపిరాడక చనిపోయినట్లు వైద్యులు తేల్చారు. దీంతో పోలీసులు అక్కడి సీసీ కెమెరాల ఫుటేజ్‌లు సేకరించారు. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించారు. షర్మిల, ఆమె మిత్రుడు ఉండే ఫ్లాట్ పక్కనే కొడగు జిల్లా విరాజ్‌పేటెకు చెందిన ఇంటర్ సెకండియర్ విద్యార్థి కర్నల్ కురై (18) తల్లితో కలిసి ఉంటున్నాడు. ఈ నెల 3న షర్మిల స్నేహితుడు ఇంట్లో లేని సమయంలో కురై ఆమె ఉండే గదిలోకి కిటికీలోంచి దూరాడు. లైంగిక కోర్కె తీర్చాలని ఒత్తిడి తేవడంతో షర్మిల గట్టిగా అరుస్తూ తోసివేశారు. కోపం పట్టలేని ఆ యువకుడు.. వంటగదిలోని కత్తితో ఆమెపై దాడి చేశాడు. ఆమె పరుపుపై పడిపోగా, మరోసారి కొట్టాడు. అరవొద్దంటూ నోటిని దిండుతో గట్టిగా మూయడంతో షర్మిల ఊపిరాడక చనిపోయారు. ఆపై సాక్ష్యాలను నాశనం చేసేందుకు రక్తపు మరకలున్న ఆమె దుస్తుల్ని తీసి, అదే గదిలో నిప్పంటించి కాల్చేశాడు. మంటలు వ్యాపించడంతో అక్కడి నుంచి పారిపోయేందుకు మళ్లీ కిటికీలోంచి దూకేశాడు. ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి ఆమె మరణించిందని, సహజ మరణంగా చూపేందుకు ఇలా చేసినట్లు నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించాడు. షర్మిల సెల్‌ఫోన్‌లోని వివరాలు ఈ కేసు దర్యాప్తునకు ఉపకరించాయి. మృతురాలి స్నేహితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఉగ్రవాదానికి తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతాం



- ఆపరేషన్ సిందూర్‌లో భూతల దాడులకు కూడా సిద్ధపడ్డాం
- భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్ సైనిక సంసిద్ధత
- షక్సాగామ్ వ్యాలీ ఎప్పటికీ భారత్‌లో భాగమే
- మీడియా సమావేశంలో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

**న్యూఢిల్లీ :** ఉగ్రవాదులు తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతామని, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని, త్రివిధ దళాల సమన్వయానికి ఇది నిదర్శనమని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ..భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్ సైనిక సంసిద్ధత దీనిద్వారా స్పష్టమైందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను చాలా కచ్చితత్వంతో అమలుచేశాం. 88 గంటల పాటు సాగిన ఆ ఆపరేషన్‌లో మన సైనిక దళాలు అత్యంత స మర్థంగా పనిచేశాయి. ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేయ గలిగాం. దాదాపు 100 మంది ఉగ్రవాదులను హతమార్చాం. ఆ సమయంలో పెద్దఎత్తున బలగాలను సరిహద్దులకు తరలించాం. పాకిస్థాన్ చిన్న తప్పు చేసినా.. భూతల దాడులను ప్రారంభించేందుకు కూడా నాడు మేం పూర్తి సన్నద్ధంగా ఉన్నాం అని ఆర్మీ చీఫ్ నాటి పరిస్థితులను వివరించారు. అలాగే ఈశాన్య సరిహద్దులో పరిస్థితులు స్థిరంగానే ఉన్నాయని, అయితే అప్రమత్తంగా ఉండటం కీలకమని వెల్లడించారు. చైనా సరిహద్దులోని భద్రత గురించి మాట్లాడుతూ.. భారత మోహరింపులు బలంగా ఉన్నాయని చెప్పారు. భవిష్యత్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటామని పాకిస్థాన్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు చేశారు. జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు సున్నితంగానే ఉన్నా.. ప్రస్తుతం అవి నియంత్రణలోనే ఉన్నాయన్నారు. ఇక వివాదాస్పద షక్సాగామ్ వ్యాలీలోని ప్రాంతం తమ దేశంలో భాగమేనని చైనా చేసిన వాదనను భారత్ మరోసారి తిప్పికొట్టింది. ఆ వ్యాలీ అప్పగింతకు సంబంధించి 1963లో పాకిస్థాన్, చైనా మధ్య జరిగిన ఒప్పందం చట్టవిరుద్ధమని జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. ఈ వివాదం పై స్పందించారు. 'షక్సాగామ్ వ్యాలీని చైనాకు అప్పగిస్తూ బీజింగ్‌తో పాకిస్థాన్ చేసుకున్న ఒప్పందం చెల్లదు. ఆ ప్రాంతంలో జరిగే ఏ కార్యకలాపాలను మేం గుర్తించబోం. చైనా-పాక్ ఆర్థిక కారిడార్ విషయానికొస్తే.. అది ఆ రెండు దేశాలు సంయుక్తంగా చేస్తోన్న చట్టవిరుద్ధమైన చర్యగానే మేం పరిగణిస్తాం' అని జనరల్ ఉపేంద్ర ద్వివేది స్పష్టం చేశారు. షక్సాగామ్ వ్యాలీ ప్రాంతంలో చైనా చేపట్టిన అభివృద్ధి పనులపై ఈ నెల 9న భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. 'పాకిస్థాన్-చైనా పేర్కొంటున్న 1963 నాటి సరిహద్దు ఒప్పందాన్ని మేం ఎప్పటికీ గుర్తించబోం. దీనిపై మా నిర్ణయంపై మారదు. షక్సాగామ్ వ్యాలీ మా దేశంలో భాగమే అని స్పష్టం చేసింది. దీనిపై చైనా స్పందిస్తూ.. భారత్‌పై అక్కసు వెళ్లగక్కింది. ఆ ప్రాంతం తమ దేశంలో భాగమేనని, అక్కడ తాము చేపడుతున్న అభివృద్ధి పనులపై భారత్ అభ్యంతరం చెప్పడానికి అవకాశం లేదని పేర్కొంది. షక్సాగామ్ వ్యాలీ కీలకమైన కారకోరమ్ రహదారిలో ఉంది. స్వాతంత్ర్యం రాగానే పాకిస్థాన్ దీన్ని ఆక్రమించుకుంది. అనంతరం దీనికి చైనాకు ధారాదత్తం చేసింది. భారత్‌కు చెందిన ప్రాంతాన్ని ఆక్రమించుకుని మరొక దేశానికి ఇవ్వడం అంతర్జాతీయ చట్టాల ప్రకారం విరుద్ధం. ఈ వ్యాలీని బీజింగ్‌కు అప్పగించడం ద్వారా పాకిస్థాన్‌తో చైనాకు రహదారి సౌకర్యం ఏర్పడింది. దీని మీదుగానే చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవాను బీజింగ్ నిర్మిస్తోంది.

# పల్లె పిలుపు..
# సంక్రాంతి పరిమళం

## పట్టణ జీవితం నుంచి ఊర్ల వైపు ప్రయాణం



### రైతు జీవితానికి పండుగ
### తెలంగాణ సంప్రదాయాలకు జీవం
### ఆంధ్రాలో ఉత్సవ కోలాహలం

సంక్రాంతి రాగానే నగరాల హడావిడి కాస్త తగ్గుతుంది. ఉద్యోగాలు, చదువు, వ్యాపారాలతో ఏడాది పొడవునా పట్టణాల్లో గడిపిన జనం-ఈ పండుగ దగ్గరికి రాగానే తమ ఊరు, తమ నేల వైపు కదులుతారు. ఇది కేవలం సెలవుల ప్రయాణం కాదు; మూలాలకు తిరిగివచ్చే సంస్కృతి యాత్ర. పల్లెలు మళ్లీ ప్రాణం పోసుకుంటాయి, ఇళ్లు వెలుగులతో నిండుతాయి.

జనతా న్యూస్ - ప్రత్యేక కథనం

> తెలంగాణలో సంక్రాంతి అంటే రైతు జీవితం, కుటుంబ బంధాలు, గ్రామీణ సంస్కృతి కలిసి కనిపించే పండుగ. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో కోడి పందాలు, సినిమాలతో ఉత్సవ వాతావరణం కనిపిస్తుంది. రూపాలు వేరైనా భావం ఒక్కటే-కలిసుండటం, పంచుకోవడం, ఆనందించడం.

### తెలంగాణ సంక్రాంతి : రైతు జీవితానికి పండుగ

తెలంగాణలో సంక్రాంతి అంటే రైతు శ్రమకు గౌరవం. వాన కోసం ఎదురుచూపులు, పంటల కాపు, చివరికి ధాన్యం చేతికొచ్చే ఆనందం-ఈ ప్రయాణానికి ముగింపే సంక్రాంతి. ఇంటి ముందర వేసే ముగ్గులు కేవలం అలంకరణ కాదు; అవి రైతు కష్టానికి గుర్తింపు.గంగిరెద్దుల నడక, హరిదాసుల పాటలు, పల్లె జానపద స్వరాలు తెలంగాణ సంక్రాంతికి ప్రత్యేకత. అరిసెలు, సకినాలు, బొబ్బట్లు వంటి సంప్రదాయ వంటకాలు పండుగ రుచిని పెంచుతాయి. కుటుంబమంతా ఒకే చోట చేరి భోజనం చేయడం, పెద్దల ఆశీర్వాదాలు తీసుకోవడం-ఇవే పల్లె పండుగ సౌందర్యం.



### మూడు రోజులు - మూడు ప్రత్యేకతలు

**భోగి:** పాతదానికి వీడ్కోలు పలికే రోజు. తెల్లవారుజామున వెలిగే భోగి మంటలు నిరాశ, అలసటకు ముగింపు పలికే ప్రతీక. పిల్లలకు భోగి పండ్లు పోసే సంప్రదాయం ఆనందాన్ని పంచుతుంది.

**సంక్రాంతి:** పంట పండిన ఆనందాన్ని పంచుకునే రోజు. సూర్యుడికి నమస్కారం, ఇంటి ముందు ముగ్గులు, కొత్త బట్టలు, సంప్రదాయ భోజనం-రైతు ముఖంలోని చిరునవ్వే ఈ రోజు అసలు అర్థం.

**కనుమ:** పశుసంపదకు గౌరవం తెలిపే రోజు. ఎద్దుల అలంకరణ, గ్రామీణ క్రీడలు, ఊరంతా కలిసి జరుపుకునే సంబరాలు గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబిస్తాయి.

### భోగి మంటలు - పది సూత్రాలు

1. ఉదయం బ్రహ్మీ ముహూర్తంలో (ఉదయం 4.00 నుంచి 5.00 గంటల మధ్య) భోగి మంటలు వేయాలి.
2. ఇంటి కి తూర్పు లేదా ఉత్తరం వైపు, శుభ్రమైన ప్రదేశంలో మంటలు వేయడం ఉత్తమం.
3. ఇంట్లోని పాత చెక్క ముక్కలు, మురికి వస్తువులు, అవసరం లేని పాత సామానును మాత్రమే భోగి మంటల్లో వేయాలి.
4. అగ్నిని దైవంగా భావిస్తూ, కర్పూరం, అక్షతలు వేసి నమస్కారం చేసుకోవాలి. మంటల్లో చెత్త లేదా ప్లాస్టిక్ పదార్థాలు వేయరాదు.
5. భోగి మంటలు వేస్తున్నప్పుడు కుటుంబ సభ్యులు అందరూ కలిసి శుభాశీస్సులు కోరుకోవాలి.
6. భోగి మంటలు దగ్ధం అయిన తర్వాత ఆ బూడిదను శుభ్రమైన ప్రదేశంలో నిల్వ చేసుకోవాలి. ఆ బూడిదను తిలకంగా లేదా ఇంటి చుట్టూ చల్లి దోష నివారణకు ఉపయోగించవచ్చు.
7. హరిదాసులు వస్తే వారికి కుడా భోగి మంట చుట్టూ తిరిగి ఇంటికి శుభ ఫలితాలు కలగజేయమని కోరాలి.
8. రబ్బర్, ప్లాస్టిక్ వస్తువులను మంటల్లో వేయడం పూర్తిగా నిషేధం.
9. విదేశాల్లో ఉన్న వారు భోగి మంటలు వేయలేని పరిస్థితుల్లో, ఇంట్లో దీపం వెలిగించి ప్రార్థన చేయవచ్చు.
10. భోగి మంటలు ఆరిపోయిన తర్వాత నీటితో పూర్తిగా ఆర్పి, ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసి, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలి.

మన సంప్రదాయాన్ని మన పిల్లలకు తెలియజేయండి. వారు వాళ్ల పిల్లలకు తెలియజేస్తారు.





### ఆంధ్రాలో కోడి పందాలు, సినిమాలతో పండుగ కోలాహలం

ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి అంటే ఉత్సవమే. గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ కోడి పందాలు, పెద్ద ఎత్తున చేరే ప్రేక్షకులు పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తాయి. అదే సమయంలో సంక్రాంతి సినిమా సీజన్‌గా పేరొందింది. భారీ అంచనాల మధ్య విడుదలైన సినిమాలతో థియేటర్లు హౌస్‌ఫుల్ అవుతుంటాయి. కోడి పందాలు, సినిమాలు, విందులు-ఇవన్నీ కలిసి అక్కడి పండుగకు ప్రత్యేక రంగు ఇస్తాయి.

### హైదరాబాద్ ఖాళీ.. పల్లెలకు కదులుతున్న జనం

సంక్రాంతి సెలవులతో హైదరాబాద్ వంటి మహానగరాలు నిశ్శబ్దంగా మారుతున్నాయి. ఐటీ ఉద్యోగులు, ప్రైవేట్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో స్వగ్రామాల బాట పట్టడంతో బస్సు, రైల్వే స్టేషన్లలో రద్దీ నెలకొంది. అదనపు బస్సులు, ప్రత్యేక రైళ్లతో రవాణా సంస్థలు ఏర్పాట్లు చేస్తుండగా-గ్రామాల్లో మాత్రం ఇంటింటా సందడి మొదలైంది. ఏళ్లుగా పట్టణాల్లో ఉన్న కుటుంబాలు కూడా ఈసారి పండుగను పల్లెల్లోనే జరుపుకోవాలని ఆసక్తి చూపిస్తున్నాయి. భోగి మంటలు, ఇంటి ముందు ముగ్గులు, బంధువుల రాకతో తెలంగాణ పల్లెలు మళ్లీ కళకళలాడుతున్నాయి.





వేగవంతమైన జీవితం, మొబైల్ సంస్కృతి మధ్య మనుషులు దూరమవుతున్న ఈ రోజుల్లో-అందరినీ ఒకే మేడపైకి తీసుకొచ్చే పండుగ సంక్రాంతి. ఇది వినియోగానికి కాదు; విలువలకు పుట్టిన పండుగ. పల్లె పిలుపే ఈ పండుగ సారం.






### జనతా న్యూస్ సంక్రాంతి శుభాకాంక్షలు

ఈ సంక్రాంతి తెలంగాణ
పల్లెలకు మళ్లీ ఊపిరి నింపాలి..
రైతు జీవితాల్లో వెలుగు నింపాలి..
తెలుగు సంస్కృతి తరతరాలకు నిలవాలి..
శుభ సంక్రాంతి

# నష్టపరిహారం కోసం నిరసన

**ఆర్డీవో కార్యాలయం ఎదుట రైతు అర్ధనగ్న నిరసన**




హుస్నాబాద్, జనత న్యూస్:గౌరవెల్లి ప్రాజెక్టు కింద భూమి కోల్పోయిన రైతుకు నష్టపరిహారం అందించడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామానికి చెందిన రైతు నందారపు సంపత్ మంగళవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట అర్ధనగ్నంగా నిరసన చేపట్టాడు.గౌరవెల్లి ప్రాజెక్టు పనులలో భాగంగా 2016లో తన తండ్రి పేరుపై ఉన్న ఎకరం 10 గుంటల భూమిని కోల్పోయానని ఆయన వాపోయాడు. పూర్తి సర్వేలో భూమి నిజమేనని నిర్ధారణ అయినప్పటికీ ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించలేదని ఆరోపించాడు. భూమిపై ఎలాంటి అమ్మకాలు, కొనుగోళ్లు జరగలేదని తెలిపాడు.ఈ విషయంపై గతంలో ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోవడంలేదని సంపత్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికే ఇదే సమస్యతో ఒకసారి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డానని తెలిపాడు.ఇప్పటికైనా న్యాయం చేయకపోతే తనకు ఆత్మహత్యే శరణ్యమని చెబుతూ బోరున విలపించాడు.పూర్తి ఆధారాలు అధికారుల వద్దనే ఉన్నాయని, వాటిని పరిశీలించి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరాడు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి


**హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి**



చిగురుమామిడి, జనత న్యూస్: యువత క్రీడలతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి అన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు మండలంలోని సుందరగిరి గ్రామంలో 'ఎస్వీ 11' క్రికెట్ జట్టుకు ఆయన మంగళవారం క్రికెట్ కిట్ ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో అద్భుతమైన ప్రతిభదాగి ఉంటుందని, దానిని వెలికితీసేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్నారని పేర్కొన్నారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల ద్వారా శారీరక్ష దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఎనగందుల శివకుమార్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ జీల్ల సంపత్ సీనియర్ నాయకులు నురుగొప్పుల ఐలయ్య, కక్కర్ల వెంకటేశ్వర్లు, కక్కర్ల సంపత్, జీల శ్రీకాంత్, మెడబోయిన శ్రీను, మెడబోయిన సంతు, వంతడుపుల రాజు, చిట్టెంపెల్లి మహేందర్, ధన్ల సంపత్, ఎస్వీ 11 జట్టు సభ్యులు, స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**బస్టాండ్, ఆర్టీసీ కార్గో పార్సెల్ కేంద్రంలో పోలీసు జాగిలాలతో తనిఖీలు**



జనత న్యూస్, కరీంనగర్ : కరీంనగర్ నగరంలో ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేసినట్లు కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ చర్యలలో భాగంగా నగరంలోని రద్దీ ప్రాంతాలు, ముఖ్యంగా కరీంనగర్ బస్టాండ్ మరియు ఆర్టీసీ కార్గో పార్సెల్ కేంద్రంలో పోలీసులు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. పోలీసు జాగిలం లియో సహాయంతో అనుమానాస్పద వ్యక్తులు, వస్తువుల కదలికలను గుర్తించేలా తనిఖీలు చేపట్టినట్లు సీపీ తెలిపారు. అలాగే నగరంలోని ప్రధాన కూడళ్లలో వాహన తనిఖీలు కొనసాగుతున్నాయని, శాంతిభద్రతలను భంగం కలిగించే ప్రయత్నాలను ముందుగానే అడ్డుకునేందుకే ఈ భద్రతా చర్యలు చేపట్టినట్లు వివరించారు. నేరాలను అరికట్టడంలో, ప్రజలకు భద్రతా భావన కల్పించడంలో ఈ తనిఖీలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. భద్రతా చర్యలకు వాహనదారులు, సాధారణ ప్రజలు పూర్తిగా సహకరించాలని కరీంనగర్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా పోలీసు కంట్రోల్ రూమ్ మొబైల్ నంబర్ 8712670744 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పోలీసు కమిషనరేట్‌కు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో యువకులతో క్రికెట్ ఆడిన కేంద్ర మంత్రి బండి సంజయ్



హుస్నాబాద్, జనత న్యూస్:కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్ నియోజకవర్గంలో పర్యటించారు. శ్రీ కొత్త కొండ వీరభద్ర స్వామి దర్శనానికి వెళ్తున్న సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం మీర్జాపూర్ రోడ్డు మర్రి ఎక్స్‌రోడ్ సమీపంలో నిర్వహిస్తున్న యూనిటీ కప్ క్రికెట్ టోర్నమెంట్ ను గమనించిన బండి సంజయ్ వాహనాల నుంచి దిగి యువకులతో కలిసి క్రికెట్ గ్రౌండ్‌కు వెళ్లారు. బల్లునాయక్ తండా, జిల్లెల గడ్డ, మీర్జాపూర్, వంగరామయ్య పల్లి గ్రామాలకు చెందిన యువకులు పాల్గొంటున్న టోర్నమెంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. యువకుల కోరిక మేరకు కొద్దిసేపు క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎలాంటి గొడవలకు తావులేకుండా స్నేహపూర్వకంగా క్రీడలు నిర్వహించుకోవాలని యువకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి తోట స్వరూప, ఫిలిం బోర్డు సెన్సార్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని సతీష్, మండల అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్, పట్టణ ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లంపల్లిలో ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**అంబేద్కర్ యువజన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ**



చిగురుమామిడి, జనత న్యూస్:సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఉల్లంపల్లి, కొండాపూర్ గ్రామ ప్రజలు,అంబేద్కర్ యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సెలబ్రేషన్స్ క్రికెట్ టోర్నమెంట్ 2026 ఉల్లంపల్లి గ్రామంలో ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపసర్పంచ్ కానవేని జితేందర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జేరిపోతుల శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా యువతను చైతన్యపరిచే నినాదాలు ఆకట్టుకున్నాయి.

**"మద్యం వద్దు -- మైదానం ముద్దు",**

"గంజాయి వద్దు -- గ్రౌండే మనకు హద్దు" అనే నినాదాలతో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యువతకు సందేశమిచ్చారు.వక్తలు మాట్లాడుతూ, క్రీడలు గ్రామీణ యువతలో క్రమశిక్షణ, ఐక్యత, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.





**క్యాలెండర్ ఆవిష్కరణ**

ఇదే వేదికపై అంబేద్కర్ యువజన సంఘం వార్షిక క్యాలెండర్ 2026 ను అతిథులు, గ్రామ పెద్దలు ఘనంగా ఆవిష్కరించారు. గ్రామాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల్లో అంబేద్కర్ యువజన సంఘం చేస్తున్న సేవలను గ్రామ పెద్దలు ప్రత్యేకంగా ప్రశంసించారు.చివరగా క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం సభ్యులను గ్రామ పెద్దలు అభినందించారు.ఈ కార్యక్రమంలో పోలోజు వెంకటేశ్వర్లు, రావుల రవీందర్, పత్తెం మొగిలి, కొత్త తిరుపతి, కోలా సురేష్, కోలా ప్రసాద్, చట్ల తిరుపతి, జనవేణి విజయ్, పత్తెం సుమన్, కానవేని శ్రీనివాస్, అరెపల్లి సాగర్, కోలా చింటూ, సయ్యద్ అలీఫ్, కానాల నర్సింగోస్ విజయకుమార్, జనవేణి అనిల్, సయ్యద్ షరీఫ్, కమల్, ఫకీర్ హుస్సేన్, ఎలగందుల ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

**రికార్డులు, మందుల నిల్వలపై సమగ్ర పరిశీలన**
**-- జిల్లా వైద్యాధికారి డా. వెంకటరమణ**



జనత న్యూస్, కరీంనగర్: మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, పీఓ ఎన్‌సీడీ డాక్టర్ ఉమాశ్రీతో కలిసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో హాజరు రిజిస్టర్, అవుట్ పేషెంట్ రిజిస్టర్, ఎన్‌సీడీ క్లినిక్‌లో అసంక్రామిత వ్యాధిగ్రస్తుల వివరాల నమోదు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఫార్మసీ స్టోర్స్‌లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల నిల్వలను తనిఖీ చేశారు. పిల్లల వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే ఐఎల్ఆర్‌ను, అలాగే దాని రోజువారీ ఉష్ణోగ్రత నమోదు రికార్డులను పరిశీలించారు. అలాగే ఐఈసీ బోర్డుపై ప్రదర్శించిన అధిక రక్తపోటు, షుగర్ వ్యాధులకు సంబంధించిన మందుల వివరాల స్పెసిమెన్లను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇన్‌పేషెంట్ వార్డును సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న గర్భిణీ మహిళ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చికిత్స కోసం వచ్చిన అవుట్ పేషెంట్లను పలకరిస్తూ వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ, ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో స్క్రీనింగ్ అయిన మహిళలకు రీ-స్క్రీనింగ్‌ను వంద శాతం పూర్తి చేస్తూ ఫాలోఅప్ చేయాలని సూచించారు. ప్రసూతి గది పరిశుభ్రతను పరిశీలించి, అక్కడ అందుబాటులో ఉండాల్సిన అత్యవసర మందులను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోపల మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పీఓ ఎన్‌సీడీ డాక్టర్ ఉమాశ్రీ, మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సల్మాన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజు నాయక్‌తో పాటు సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నాయకుడి జన్మదిన వేడుకలు, వృద్ధులకు వివిధ వస్తువుల వితరణ



జనత న్యూస్ బెజ్జంకి: మండల మాజీ ఎంపీపీ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు, అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం దామోదర్ యువసేన సభ్యులు గాగిల్లాపూర్ , అనంతసాగర్ గ్రామాలలో గల వృద్ధాశ్రమాలలో వృద్ధులకు బియ్యం, పండ్లు, బ్లాంకెట్లు వివిధ వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు దామోదర్ యువసేన సభ్యులు మచ్చ కుమార్, వేల్పుల శ్రీకాంత్, కర్రావుల సందీప్ కుమార్, చుక్క హరీష్, దేవరాజు, సమీకృత్, మహేందర్, అంజి, దినేష్, శ్రావణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# 6 నెలలకోసారి "ఆరోగ్య మహిళ" వైద్య పరీక్షలు తప్పనిసరి

## మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ
## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



జనత న్యూస్, కరీంనగర్ : మహిళలు ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా "ఆరోగ్య మహిళ" వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం రేకుర్తిలోని పల్లె దవాఖానాను ఆమె సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలకు బీపీ పరీక్షలు చేయించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య సిబ్బందితో మాట్లాడిన కలెక్టర్, ప్రతి మహిళ ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. తొలి దఫా పరీక్షల అనంతరం ఆరు నెలల తర్వాత రెండో దఫా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. బీపీ, షుగర్ వ్యాధులతో బాధపడుతున్న వారికి పల్లె దవాఖానాల ద్వారా ప్రతి నెలా మందులు అందేలా చూడాలని తెలిపారు. రక్తహీనత ఉన్న మహిళలపై ప్రత్యేక దృష్టి సారించి వారికి ఐరన్, క్యాల్షియం మాత్రలు అందించడంతో పాటు ఐరన్ సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. గర్భిణీ మహిళలకు తప్పనిసరిగా నాలుగు ఏఎన్‌సీ పరీక్షలు నిర్వహించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. బాలింతలకు బలవర్ధకమైన ఆహారం తీసుకునేలా సలహాలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ, సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఎంపిక

**రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ స్థానం : జిల్లా కలెక్టర్ అభినందన**



జనత న్యూస్, కరీంనగర్ : రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో తన ప్రతిభను చాటుకుని రాష్ట్రంలోనే ప్రథమ స్థానాన్ని సాధించి జాతీయ, సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లకు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఎస్. అర్చనను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. ఈనెల 7 నుంచి 9 వరకు కామారెడ్డిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్. అర్చన, "రీ క్రియేషనల్ మ్యాథమెటికల్ మోడలింగు థీమ్‌పై "మల్టీ టాస్కింగ్ మాథ్స్ మోడలు అంశంతో రూపొందించిన ప్రాజెక్టును ప్రదర్శించారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రస్థాయిలో మొదటి స్థానానికి ఎంపికైంది. దీంతో అర్చన ఈనెల 18న జరగనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌తో పాటు త్వరలో జరగనున్న జాతీయ సైన్స్ ఫెయిర్‌లో కూడా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే కూడా అర్చనను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఎంఈఓ ఆనందం, గైడ్ టీచర్ కే. స్వాతి, ప్రధానోపాధ్యాయుడు బి. భీమేష్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జపాన్ పర్యటనకు ఎలగందల్ మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిక

"సకురా" సైన్స్ కార్యక్రమంలో ప్రతిభ -- జిల్లా కలెక్టర్ అభినందన

జనత న్యూస్, కరీంనగర్ : "సకురా" సైన్స్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయిలో ప్రతిభను చాటి జపాన్ పర్యటనకు ఎంపికైన ఎలగందల్ తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని గుర్రాల శివాంజలిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. తెలంగాణ మోడల్ స్కూల్, ఎలగందల్‌లో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న శివాంజలి రాత పరీక్ష, స్క్రీనింగ్ టెస్టులలో ప్రతిభ చూపి ఈ అంతర్జాతీయ పర్యటనకు ఎంపికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా కేవలం నలుగురు విద్యార్థులకే ఈ అవకాశం దక్కగా, అందులో కరీంనగర్ జిల్లాకు చెందిన శివాంజలి ఎంపిక కావడం విశేషంగా పేర్కొన్నారు. మే 24 నుండి 30 వరకు జపాన్ పర్యటించనున్న శివాంజలి అక్కడి పరిశ్రమలు, పరిశోధనా సంస్థలను సందర్శించి శాస్త్రసాంకేతిక రంగంలో అవగాహన పెంచుకోనున్నారు. ఇది ఇతర విద్యార్థులకు కూడా ప్రేరణగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే కూడా శివాంజలిని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఎంఈఓ ఆనందం, ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్, శివాంజలి తల్లిదండ్రులు కరుణాకర్, శారదతో పాటు ఇతరులు పాల్గొన్నారు.



## రిజిస్ట్రేషన్లలో ప్రభుత్వ మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలి

**నిబంధనల ఉల్లంఘనకు కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




జనత న్యూస్, కరీంనగర్ : భూములు, ప్లాట్ల రిజిస్ట్రేషన్లలో ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలు తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సబ్ రిజిస్ట్రార్లు, తహసిల్దార్లను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సబ్ రిజిస్ట్రార్లు, తహసిల్దార్లు, సుడా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూముల రిజిస్ట్రేషన్లు, నిషేధిత భూముల జాబితా, లేఅవుట్ ప్రక్రియ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, గత సమావేశంలో చర్చించినట్లుగా అన్ని శాఖల వద్ద భూముల నిషేధిత జాబితా ఒకే విధంగా ఉండేలా నవీకరించినట్లు తెలిపారు. ఈ జాబితా సబ్ రిజిస్టర్ కార్యాలయాలు, ఆర్డీవో, తహసిల్దార్ కార్యాలయాల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, అలాగే కార్యాలయాల్లో ప్రజలకు కనిపించే చోట ప్రదర్శించాలని ఆదేశించారు. భూముల కొనుగోలు--అమ్మకాలకు ముందు ప్రజలకు అవసరమైన సూచనలు తెలియజేసే విధంగా మార్గదర్శకాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, ఇంటి నెంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్ జరిగే సందర్భాల్లో మున్సిపల్ జారీ చేసిన ఎస్ఓపీ మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలని అన్నారు. అక్రమ హౌస్ నెంబర్లను ఇప్పటికే రద్దు చేసినట్లు, వాటి జాబితాను అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు పంపిస్తున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు ముందు అన్ని ప్రభుత్వ నిబంధనలను పరిశీలించాలని, ఉల్లంఘనలకు పాల్పడితే సీసీఏ రూల్స్ ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్‌కు ముందు లేఅవుట్ అనుమతులను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.

**తహసిల్దార్లతో ప్రత్యేక సమావేశం**

ప్రజాసేవలో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ తెలిపారు. తహసిల్దార్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని, సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా రిజిస్ట్రార్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

**రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ**



జనత న్యూస్, హైదరాబాద్: దళితుల హక్కుల సాధన, అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని మానకొండూరు ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. హైదరాబాద్ హరిత హోటల్ ప్లాజాలో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించనున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, జేబి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం తరఫున ఎస్సీ కుల బాంధవులకు హృదయపూర్వక నమస్సుమాంజలు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సీల హక్కుల సాధన కోసం అనేక సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎస్సీలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటికి సమాధానం చెప్పేలా పోరాడతానని, వారికి రావాల్సిన ఉపాధి, సంక్షేమ పథకాలు వేగంగా అందేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రతి అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఎస్సీల హక్కులకు భంగం కలగకుండా చూస్తానని స్పష్టం చేశారు. ఒక శాసనసభ్యుడిగా ముఖ్యమంత్రితో నేరుగా మాట్లాడే అవకాశం తనకు ఉందని, ప్రతి విషయంలో ఎస్సీలకు తగిన ప్రాధాన్యం కల్పించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ తరఫున ఒక సైనికుడిలా పార్టీకి కంచుకోటగా నిలబడి, అధిష్టానం ఆదేశాల మేరకు నిబద్ధతతో పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు నమిండ్ల శ్రీనివాస్, టీపీసీసీ స్టేట్ సీనియర్ వైస్ చైర్మన్ (ఆర్గనైజేషన్) డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, పత్తి కుమార్, దెబ్బేట రమేష్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొరివి అరుణ్, ఆరేపల్లి రాజేందర్, తిప్పర్తి శ్రీధర్, జలపల్లి నరేందర్, దుర్గం భాస్కర్‌తో పాటు రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కరీంనగర్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

**బీఆర్ఎస్--బిజెపిని చిత్తుచిత్తుగా ఓడిస్తాం : వెలిచాల రాజేందర్ రావు**




జనత న్యూస్, కరీంనగర్ : రాబోయే నగరపాలక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించి కరీంనగర్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులంతా సమిష్టిగా పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ నూతన ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు స్పష్టం చేశారు. అసెంబ్లీ ఇన్‌చార్జ్‌గా నియమితులైన అనంతరం తొలిసారిగా మంగళవారం కరీంనగర్‌కు వచ్చిన ఆయన, డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కరీంనగర్ కాంగ్రెస్ నాయకుల మధ్య ఎలాంటి భేషజాలు లేవని, అందరం కలిసికట్టుగా రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. నగరాభివృద్ధి కోసం ప్రత్యేక మేనిఫెస్టోను రూపొందించామని, దానిని ఒక భగవద్గీతలా భావిస్తూ కరీంనగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని రాజేందర్ రావు తెలిపారు. కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ నగరంగా, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల్లో ఆదరణ, సామాజికంగా పలుకుబడి ఉన్న నాయకులకు టికెట్లు ఇస్తామని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు కల్పించేలా కృషి చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బిజెపి నేతలు పరస్పర అవగాహనతో పనిచేస్తున్నారని ఆరోపించారు. వారి రాజకీయ ఆటలకు ప్రజలు స్వస్తి పలికే రోజు దగ్గరలోనే ఉందని, రాబోయే ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని పేర్కొన్నారు. ఇదే సమయంలో అసెంబ్లీ ఇన్‌చార్జ్‌గా నియమితులైన వెలిచాల రాజేందర్ రావుకు కరీంనగర్‌లో ఘన స్వాగతం లభించింది. విలేకరుల సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అర్బన్ డీసీసీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, మాజీ ఎమ్మెల్యేలు ఆరేపల్లి మోహన్, కోడూరు సత్యనారాయణ గౌడ్, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడ రహదారిలో కొనసాగుతున్న రద్దీ

**భారీగా వాహనాల రాకతో ట్రాఫిక్ జామ్**

**హైదరాబాద్, జనవరి 13:** సంక్రాంతి సెలవులు రావడంతో పట్నం పల్లె బాట పట్టింది. శనివారం నుంచే స్కూళ్లకు సెలవులు ప్రకటించడంతో ఆదివారం వరకు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడాయి. ఎల్బీ నగర్, ఎంజీబీఎస్, జేబీఎస్, శివారులోని ఉప్పల్ రింగ్ రోడ్, కూకట్?పల్లి, ఆరంఘర్ చౌరస్తా, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, లింగంపల్లి, ఎల్బీ నగర్, దిల్ సుఖ్ నగర్ ,హయత్ నగర్ లోని బస్టాండ్లలో ప్రయాణికులు కిక్కిరిసిపోయారు. ఇక సెలవులు ప్రకటించిన నాలుగు రోజుల తర్వాత కూడా నేషనల్ హైవేలపై రద్దీ తగ్గలేదు. కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్ ప్లాజా దగ్గర నాలుగోరోజు కూడా వాహనాల రద్దీ ఉండటంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఇప్పటికే దాదాపు 30 లక్షల మందికి పైగా ప్రయాణికులు సిటీని వదిలి ఊళ్లకు వెళ్లారని సమాచారం. టోల్ గేట్ల దగ్గర ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా నివారణ చర్యలు చేపట్టారు పోలీసులు. ప్రతి 3 సెకండ్లకు ఒక్కొక్క వాహనం కదిలేలా ఏర్పాట్లు చేపట్టారు టోల్ సిబ్బంది. టిజిఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినా జనం భారీగా తరలివస్తుండటంతో ఆదివారం బస్సుల కోసం ప్రయాణికులు ఎదురుచూడాల్సి వచ్చింది. ఇదే అదనుగా ప్రైవేటు వెహికల్స్ భారీగా చార్జీలు పెంచి అందినకాడికి దోచుకుంటున్నారు. ప్రయాణికులు భారీగా తరలిరావడంతో ఆయా రూట్లలో ట్రాఫిక్ స్తంభించింది.

# మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ మేయర్ పీఠం బీఆర్ఎస్‌దే

**ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం : ఎమ్మెల్యే గంగుల కమలాకర్**



జనత న్యూస్, కరీంనగర్ : కరీంనగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ అధ్యక్షతన నగరానికి సంబంధించిన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ మేయర్ పీఠం బీఆర్ఎస్ పార్టీదేనని గంగుల కమలాకర్ ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో మాట్లాడిన ఆయన, బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఉపయోగపడే అనేక అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడెప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని, బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలంగాణలో తిరిగి అధికారంలోకి రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పటికీ గత రెండేళ్లలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఈ రెండు పార్టీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులను తయారు చేసే పార్టీ అని పేర్కొన్నారు. కరీంనగర్ మున్సిపల్ ఎన్నికలకు ఇన్‌చార్జ్‌లుగా మాజీ మంత్రి హరీశ్‌రావు, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌లు వ్యవహరిస్తారని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు పార్టీ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని, సరైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఒక్కో డివిజన్‌కు ఒక్కొక్కరు బాధ్యతలు తీసుకుని పని చేయాలని సూచించారు. కొంతమంది పార్టీని విడిచి వెళ్లినా బీఆర్ఎస్‌కు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. ఎన్ని సర్వేలు చేసినా నూటికి 90 శాతం ఫలితాలు బీఆర్ఎస్‌కే అనుకూలంగా ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే 15 ఏళ్ల పాటు కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంటుందని పేర్కొన్నారు. నాయకులు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ నెల 19న కేటీఆర్ కరీంనగర్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్‌తో పాటు మాజీ కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నాయకులు, ఆయా డివిజన్ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్ అక్రమ మార్పులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**బాధ్యులను గుర్తించి సరైన ఓటర్ జాబితా ప్రకటించాలి : మాజీ మంత్రి గంగుల కమలాకర్**



జనత న్యూస్, కరీంనగర్: రాత్రికి రాత్రే ఓటర్ లిస్టును మార్చిన వ్యక్తులను గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సరైన ఓటర్ జాబితాను ప్రకటించాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిను ఆమె కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ, నిన్నటి రోజు రాత్రికి రాత్రే ఓటర్ లిస్టులో మార్పులు జరిగాయని ఆరోపించారు. ఇది బడుగు, బలహీన వర్గాలకు దక్కాల్సిన రిజర్వేషన్లు దక్కకుండా చేయాలనే కుట్రలో భాగమేనని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటే కాంగ్రెస్, బీజేపీలకు వణుకు పుడుతుందని వ్యాఖ్యానించారు. తప్పుల తడకగా ఉన్న ఓటర్ జాబితాపై ఈ రెండు పార్టీలు స్పందించకపోవడం వెనుక ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఇంటి ఓటర్ లిస్టును తాము నివసిస్తున్న డివిజన్ కాకుండా వేరే డివిజన్‌కు మార్చడంపై ఎవరి హస్తం ఉందో తేల్చాలని డిమాండ్ చేశారు. ఒక ఎమ్మెల్యేకే ఇలా జరిగితే సాధారణ ప్రజల పరిస్థితి ఏంటని అధికారులను నిలదీశారు. ఓటర్ లిస్ట్ రూపొందించిన సమయంలో కంప్యూటర్ ఆపరేటర్ వద్ద ఎవరు ఉన్నారు, జిల్లా కలెక్టర్ లేదా మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు లేకుండానే ఈ మార్పులు ఎలా జరిగాయో స్పష్టత ఇవ్వాలని కోరారు. ఎన్నికల కమిషన్‌కు తెలియకుండా ఇంత పెద్ద ఎత్తున అవకతవకలు ఎలా జరిగాయన్న అంశంపై సమగ్ర వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డుకునే ఉద్దేశంతోనే కావాలనే ఓటర్ లిస్టును తప్పుల తడకగా తయారు చేశారని గంగుల కమలాకర్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. రేపటి వరకు చర్యలు తీసుకుని సరైన ఓటర్ లిస్టును ప్రకటించకపోతే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాకలో కాంగ్రెస్ జోష్

**మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతాం: వివేక్**

సిద్దిపేట, జనవరి 13: రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. గతంకంటే దుబ్బాకలో కాంగ్రెస్ జోష్ కనిపిస్తోంది..ఆ ప్రాంతంలో మెజార్టీ సర్పంచులను కాంగ్రెస్ గెలుచుకుంది.. అదే జోష్ లో మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ విజయం సాధించి దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగుర వేయాలన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. కాంగ్రెస్ ప్రభుత్వంలో దుబ్బాకలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రూ.15కోట్లతో దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు.

# కోరమీసాల వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

**కొత్తకొండ వీరభద్రస్వామిని దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్**



జనత న్యూస్, హుస్నాబాద్: కోరమీసాల వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండలోని వీరభద్రస్వామి ఆలయాన్ని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కొత్తకొండకు వచ్చిన కేంద్ర మంత్రికి స్థానిక బీజేపీ నేతలు కోలాటాలు, డప్పులతో ఘన స్వాగతం పలికారు. ఆలయానికి చేరుకున్న బండి సంజయ్‌కు ఆలయ నిర్వాహకులు, పూజారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన బండి సంజయ్, తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతితో ముడిపడిన ఈ పండుగను తెలుగు ప్రజలు ఆనందంగా, సంబురంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. విదేశీ సంస్కృతికి అలవాటు పడుతున్న ఈ తరుణంలో ముగ్గుల పోటీలు, సంక్రాంతి సంబురాల ద్వారా తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలకు ప్రతి ఏటా రావడం ఆనవాయితీగా కొనసాగుతోందని, కోరిన కోరికలు తీర్చే కోరమీసాల వీరభద్రస్వామి అనేక సందర్భాల్లో తన మహిమను చాటుకున్నారని అన్నారు. చెడు ఆలోచనలు కలిగినవారిలో మార్పు తీసుకొచ్చే శక్తి వీరభద్రస్వామికి ఉందని పేర్కొన్నారు. ఈ జిల్లా, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ సంకల్పంతో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దే దిశగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర తదితర పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలకు తరలివస్తున్న నేపథ్యంలో ఆలయ అభివృద్ధికి భవిష్యత్తులోనూ తనవంతు సహకారం అందిస్తానని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# 'వీబీ-జీ రామ్ జీ' పథకం ఎందుకు వద్దు? కాంగ్రెస్ స్పష్టం చేయాలి

**తెలంగాణకు అదనంగా రూ.340 కోట్లు -- కేంద్ర మంత్రి బండి సంజయ్**



జనత న్యూస్, కరీంనగర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'వీబీ--జీ రామ్ జీ' పథకం గ్రామాలకు శాశ్వత ఆస్తులు సృష్టించడంతో పాటు రైతులకు ఉపశమనం కలిగించే అద్భుతమైన ఉపాధి పథకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రజలకు మంచి జరుగుతుంటే కాంగ్రెస్‌కు ఎందుకింత అక్కసు అని ప్రశ్నించారు. మంగళవారం సాయంత్రం కరీంనగర్‌లోని త్రిధా హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ, ఈ నూతన చట్టబద్ధ ఉపాధి పథకం ద్వారా ప్రతి ఒక్కరికీ కచ్చితంగా 125 రోజుల పని కల్పించడంతో పాటు, వ్యవసాయ సీజన్‌లో కూలీలు దొరకక ఇబ్బంది పడుతున్న రైతులకు కూడా ఈ పథకం ఉపశమనం కలిగిస్తుందని చెప్పారు. గతంతో పోలిస్తే దేశవ్యాప్తంగా అదనంగా రూ.17 వేల కోట్లు కేంద్రం కేటాయించబోతుండగా, తెలంగాణకు సుమారు రూ.340 కోట్లు అదనంగా అందనున్నాయని తెలిపారు. ఉపాధి పనుల ద్వారా గ్రామాలకు దీర్ఘకాలిక ఆస్తులు ఏర్పడేలా ఈ పథకం రూపొందించబడిందని, పనుల ఎంపిక గ్రామసభల ద్వారానే జరుగుతుందని చెప్పారు. పనులు నిర్ణీత సమయంలో కల్పించకపోతే కూలీలకు వడ్డీతో సహా ఉపాధి భత్యం చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ పథకం కూలీలకే కాకుండా రైతులకు కూడా మేలు చేసేదని అన్నారు. ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తీసేశారంటూ కాంగ్రెస్ చేస్తున్న విమర్శలు నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. గతంలో వాల్మీకీ, అంబేద్కర్ పేర్లతో ఉన్న వాంబే ఇండ్ల పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా ఆవాస్ యోజనగా మార్చలేదా? ఎన్టీఆర్ పేరుతో ఉన్న హైదరాబాద్ ఎయిర్-పోర్టును రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా మార్చలేదా? అని ప్రశ్నించారు. మీరు చేస్తే సంసారరా మేము చేస్తే వ్యభిచారమా? అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు మేలు చేసే ఈ పథకం కావాలా? వద్దా? కాంగ్రెస్ స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీరాముడి పేరును ఎప్పటికీ గౌరవిస్తామని, రామ్ మార్గంలో నడుస్తామని అన్నారు. కేంద్ర--రాష్ట్రాల భాగస్వామ్యంతోనే ఈ పథకం అమలవుతుందని, ఇందులో తప్పేముందని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ బాస సత్యనారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, వాసాల రమేశ్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజన్నకు ఘనంగా 'ఆకుపూజ'

**యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆలయ క్షేత్రపాలకుడైన ఆంజనేయస్వామికి 'ఆకుపూజ'ను ఆలయ అర్చకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కొండపైన విష్ణుపుష్కరిణి పక్కన ఉన్న హనుమాన్ టెంపుల్ లో స్వామివారి మూలవిరాట్ ను పవిత్ర జలంతో శుద్ధి చేసి మన్యుసూక్త పారాయణాలతో అభిషేకం చేశారు. సింధూరంతో పాటు పలు రకాల సుగంధ ద్రవ్యాలు, పూల మాలలతో అంజన్న విగ్రహాన్ని అందంగా అలంకరించి ప్రత్యేకంగా తెప్పించిన తమలపాకులతో స్వామివారికి నాగవల్లి దళాలతో అర్చన జరిపారు. అనంతరం స్వామివారికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటిపండ్లను నైవేద్యంగా సమర్పించి భక్తులకు పంపిణీ చేశారు. మరోవైపు ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అబశ్రీశ్రీఇందులో భాగంగా గోదాదేవికి నిర్వహిస్తున్న నీరాటోత్సవాలను పురస్కరించుకుని.. గోదా అమ్మవారికి పంచామృతాలతో నవకలశ స్నపనం చేపట్టి అమ్మవారి సేవలను ఆలయ మాడవీధుల్లో ఊరేగించారు. ఇదిలా ఉండగా ఆలయంలో నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. భక్తులు జరిపించిన పలు రకాల పూజలు, నిత్య కైంకర్యాల ద్వారా మంగళవారం ఆలయానికి రూ.22,72,156 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఆఫీసర్లు వెల్లడించారు.



EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com